బౌరంపేట్ ల్యాండ్‌మార్క్-2లో జరిగిన వినాయక పూజలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ శ్రేణులు



దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్‌లో గణనాథుడి పూజలో పాల్గొన్న కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ , తదితరులు

ఓల్డ్‌బోయిన్‌పల్లిలో గణపతిని దర్శించుకున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్, భక్తులు

రామారావునగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం ఆవరణ వద్ద మహాఅన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ సబీహాబేగం, నాగుల సత్యం, తదితరులు



కేపీహెచ్‌బీ కాలనీలో శ్రీలక్ష్మీగణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ గణనాథుడి వద్ద పూజలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బీఆర్ఎస్ నేతలు రాజేశ్‌రాయ్, సాయిశ్రీనివాస్, పవన్, జీఎల్ఎన్‌రెడ్డి, కవిన్, తదితరులు

వివేకానందనగర్ డివిజన్ పరిధిలో జరిగిన వినాయక పూజలో కార్పొరేటర్ మాధవరం రోజాదేవీరంగారావు, మహిళలు

కొంపల్లి మున్సిపాలిటీ, ఎన్‌సీఎల్ నార్త్ కాలనీలో ప్లేసెంట్ వ్యాలీ అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జరిగిన కుంకుమార్చనలో మహిళలు

బొజ్జ గణపయ్యకు విశేష పూజలు.. అన్నదానాలు

కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి నియోజకవర్గాల్లో బొజ్జ గణపయ్య భక్తుల నుంచి విశేష పూజలు అందుకుంటున్నాడు.. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో కొలువుదీరిన గణనాథుడికి శనివారం మండప ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులు ప్రత్యేక పూజలు చేసి.. అన్నదానాలు చేపట్టారు. కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు, ఉత్సవ కమిటీల ఆహ్వానాల మేరకు ఆయా వినాయక మండపాల వద్ద పలువురు రాజకీయ నేతలు, పార్టీ శ్రేణులు, తదితరులు హాజరై పూజలు నిర్వహించారు.

– కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి జోన్‌ల బృందం, సెప్టెంబర్ 14

నిజాంపేట్‌లో గణనాథుడి ప్రత్యేక పూజలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, తదితరులు

నిజాంపేట్ కార్పొరేషన్ గ్రామపంచాయతీ వద్ద ..

బాలాజీనగర్ డివిజన్, సేవాలాల్ నగర్‌లో గణనాథుడి పూజలో కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస్‌రావు, సీఐ ముత్తు, భక్త మండలి సభ్యులు శంకర్‌నాయక్

ఫతేనగర్‌లో పూజలు చేసిన కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్

ఘనంగా హిందీ భాషా దినోత్సవం

కొండాపూర్, సెప్టెంబర్ 14 : హిందీ భాషా దివస్‌ను పురస్కరించుకుని శనివారం కొండాపూర్‌లోని సంస్కృతి హైస్కూల్‌లో హిందీ భాష దివస్ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ మంగళారపు లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై హిందీ భాష ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు హిందీ గొప్పదనాన్ని వివరిస్తూ నృత్యరూపకంలో కథలు, భాష గొప్పదనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మూసాపేటలోని పంచశీల పాఠశాలలో జాతీయ హిందీ భాషాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాలలో జాతిపిత మహాత్మాగాంధీ, హిందీ కవి ప్రేమ్‌చంద్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల కరస్పాండెంట్ డి.శ్రీనివాస్, ప్రిన్సిపాల్ అనిత, ఉన్నారు. – కేపీహెచ్‌బీ కాలనీ

అనుభవంతోనే వృత్తినైపుణ్యం సాధ్యం

ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ రబీ శంకర్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 14 : అనుభవంతోనే వృత్తి నైపుణ్యం సాధ్యమని, వృత్తి పట్ల విశ్వాసం, నిబద్ధత, అంకితభావం ఎదుగుదలకు దోహదపడుతుందని భారతీయ రిజర్వ్‌బ్యాంకు డిప్యూటీ గవర్నర్ టి.రబీశంకర్ అన్నారు. శనివారం గచ్చిబౌలిలోని లీ మెరిడీయన్ హోటల్‌లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్సూరెన్స్ అండ్ రిస్క్ మెనేజ్‌మెంట్(ఐఐఆర్ఎం) స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన.. 2022-24 సంవత్సరానికి వివిధ కోర్సుల్లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసుకున్న విద్యార్థులకు పట్టాలు, ఉత్తమ ప్రతిభ కనభరిచిన వారికి బంగారు పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తరగతి గదుల్లో నేర్చుకున్నంత సులభంగా వృత్తి నైపుణ్యాన్ని సాధించలేమని, కేవలం అనుభవంతోనే అది సాధ్యమవుతుందని అన్నారు. వృత్తి పరంగా ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నప్పుడే సత్ఫలితాలు సాధ్యమవుతామని పేర్కొన్నారు. ఐఐఆర్ఎం డైరెక్టర్ రాజ్‌కుమార్ సిన్హా, ఆర్‌బీఐ రీజినల్ డైరెక్టర్ అభిషేక్ కౌర్ ముజుందార్,ప్రముఖులు పాల్గొన్నారు.

ఐఐఆర్ఎం స్నాతకోత్సవంలో విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ రబీ శంకర్

బాలబాలికలకు డ్రాయింగ్ కాంపిటేషన్

దుండిగల్, సెప్టెంబర్ 14 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బండారి లేఅవుట్ సంక్షేమ సంఘం, మధు పెయింటింగ్ ఇనిస్టిట్యూట్, స్టోరీ లైన్ టాయ్స్ అండ్ గిఫ్ట్ షాప్ ఆధ్వర్యంలో శనివారం బాలబాలికలకు డ్రాయింగ్ కాంపిటేషన్ నిర్వహించా రు. ఈ కాంపిటేషన్‌లో గెలిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఈ సందర్భంగా 27వ వార్డు కార్పొరేటర్ జ్యోతిరెడ్డి, బండారు లేఔట్ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ నరసింహారెడ్డిలు అందించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. బాల బాలికలు ఈ పెయింట్ పోటీల్లో చాలా ఉత్సాహంగా పాల్గొన్నారని, వారు వేసిన పెయింటింగ్స్ చాలా అందంగా ఉన్నాయని.. వారిని అభినందించారు. పిల్లల్లో ఉన్న కలను బయటకు తీయడానికి ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయని, నిర్వాహకులు కోటేశ్వరరావు, దశరథి, శ్రీనివాసులను అభినందించారు.

బాల్‌బ్యాడ్మింటన్ రాష్ట్ర సబ్ జూనియర్స్ జట్టు ఎంపిక పోటీలు

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 14 : కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని రమ్యాగ్రౌండ్‌లో రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ సబ్‌జూనియర్స్ జట్టు ఎంపిక పోటీలు ప్రారంభమైయ్యాయి. శనివారం ఈ పోటీలను తెలంగాణ బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ శ్రీనివాస్ రావు, అధ్యక్షుడు పి.రామకృష్ణారావు, ప్రధాన కార్యదర్శి రవీందర్‌గౌడ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ నెల 25 నుంచి 29 వరకు హర్యానా రాష్ట్రంలోని రోతక్ సిటీలో 43వ జాతీయ స్థాయి సబ్‌జూనియర్స్ బాల్‌బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర బాలురు, బాలికల సబ్ జూనియర్ జట్ల ఎంపికలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాలకు చెందిన క్రీడాకారులతో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎంపిక పోటీల్లో ఉత్తమంగా రాణించిన 10 మంది(బాలురు), 10 మంది(బాలికలు) క్రీడాకారులను రాష్ట్ర జట్టుగా గుర్తించి... జాతీయ స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. మొదటి రోజు బాలికల జట్టును ఎంపిక చేస్తామని, నేడు బాలుర జట్టును ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేపీహెచ్‌బీ కాలనీ భగత్‌సింగ్ స్పోర్ట్స్ క్లబ్ అడ్వైజర్ జాలారి శివ నారాయణరావు, రామకృష్ణ, వెంకట్‌రావు , తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీలో జరిగిన బాల్‌బ్యాడ్మింటన్ సబ్‌జూనియర్స్ జట్టు ఎంపిక పోటీల్లో క్రీడాకారులతో అసోసియేషన్ చైర్మన్ శ్రీనివాస్‌రావు, అధ్యక్షుడు రామకృష్ణారావు, ప్రధాన కార్యదర్శి రవీందర్‌గౌడ్‌లు

శిల్పాగార్డెన్ సమస్యలు పరిష్కరించాలి

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 14: కొండాపూర్ శిల్పాగార్డెన్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కోరారు. ఈ మేరకు శనివారం వారు స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని వివేకానందనగర్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. కాలనీలో చాలా కాలంగా అసంపూర్తిగా మిగిలిపోయిన సీసీరోడ్డు పనులను పూర్తి చేయాలని, శిల్పాగార్డెన్‌లో 1,2,3 లేన్లలో 100 అడుగుల ప్రధాన రహదారికి కలుపుతూ సీసీరోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో శిల్పాగార్డెన్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు యూ. రామలింగేశ్వరరావు, లగడపాటి రమేశ్‌బాబు, ఆంజనేయులు, సురేంద్ర, రవిబాబు, అభినవ్ ఉన్నారు.

అలరించిన నృత్యాభినయం .. గానా మధురం

మాదాపూర్, సెప్టెంబర్ 14: కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. మాదాపూర్‌లోని అన్నమాచార్య బావనా వాహినిలో పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు ఆధ్వర్యంలో శనివారం శ్రీ వేంకటేశ్వర స్వామి సంకీర్తనలను నిర్వహించారు. ఇందులో భాగంగా అన్నమాచార్య బావనా వాహిని విద్యార్థులు తొలుత విష్ణు సహస్రనామ స్తోత్రము, లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రం, అన్నమాచార్య అష్టోత్తర శతనామావళి, అన్నమ గాయత్రి వంటి సంకీర్తనలకు కుమారి తనయ నృత్యార్చన చేయగా.. స్రవంతి ఆర్ట్స్ అకాడమీ శిష్య బృందం తనయ, శ్రీ విద్య, శ్రావ్య, శ్రీనిక, సుధీశ్‌లు మృదంగం, పవన్ కుమార్, శిరీషలు కలిసి కట్టుగా సంకీర్తనలకు నృత్యాభినయం చేశారు. అనంతరం కళాకారులను పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

సూరారం కట్టమైసమ్మ రోడ్డు మూసివేత..

దుండిగల్, సెప్టెంబర్ 14 : గణేశ్ నిమజ్జనం ఏర్పాట్లలో భాగం గా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఉండేందుకు సూరారం కట్టమైసమ్మ రోడ్డును ఈ నెల 15 నుంచి 17 వరకు భారీ వాహనాలతోపాటు ఇతర వాహనాలకు అనుమతి లేదని సూరారం పోలీసులు తెలిపారు. ఈ మేరకు బహదూర్‌పల్లి, సూ రారం జంక్షన్ వద్ద వాహనాలను ఇతర ప్రాంతాలకు మళ్లిస్తామని, దీనిలో భాగంగా గండి మైసమ్మ నుండి సూరారం వైపుకు వచ్చే వాహనదారులు బహదూర్‌పల్లి జంక్షన్ నుంచి దూలపల్లి విలేజ్, జీడిమెట్ల ఇండస్ట్రీయల్ మీదుగా బాలానగర్‌కు వెళ్లాలని, బాలానగర్ నుంచి వచ్చే వాహనదారులు సూరారం జంక్షన్ వద్ద ఎడమ వైపునకు వెళ్లి.. బౌరంపేట్ స్నేక్ పార్కు మీదుగా బహదూర్‌పల్లి జం క్షన్ రోడ్డు మీదుగా వెళ్లాలని సూచించారు.

ఎంఎల్ ఆర్ఐటీలో ఏసీఎం స్టూడెంట్ చాప్టర్ ప్రారంభం

దుండిగల్, సెప్టెంబర్ 14: మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఎల్ఆర్ఐటీ)లో సీఎస్ఈ ఎఐఎంఎల్ డిపార్ట్‌మెంట్‌లో అసోసియేషన్ ఫర్ కంప్యూటింగ్ మెషినరీ స్టూడెంట్ చాప్టర్ ఇంజినీర్స్ డేను శనివారం ఆడిటోరియంలో ప్రారంభించారు. ఈ వేడుకల్లో హెచ్‌సీఎల్ టెక్నాలజీలో ఎంటర్‌ప్రైజ్ అర్కిటెక్ డా.గోపాలకృష్ణ బెహరా ముక్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సాంకేతిక భవిష్యత్‌ను రూపొందించడంలో జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాముఖ్యతపై వివరించారు. ఏసీఎం హైదరాబాద్ దక్కన్ చాప్టర్ వైస్ చైర్‌పర్సన్ డా.మునిరాజు నాయుడు వడ్లమూడి మాట్లాడుతూ.. విద్యార్థులు నిపుణుల మధ్య ఆవిష్కరణలు, సహకారాన్ని పెంపొందించడంలో ఏఎంసీ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఎంఎల్ఆర్ఐటీ వ్యవస్థాపక కార్యదర్శి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఏఎంసీ బాడిని ఏర్పాటు చేయడంలో డా. కె.సాయిప్రసాద్, జె.విజయ్‌గోపాల్ చేసిన కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.శ్రీనివాస్‌రావు, డీన్‌హెడ్ ఐక్యూఎసీ డా.రాధికాదేవి, సీఎస్ఈ హెచ్ఓడీ డా.కె.సాయిప్రసాద్, కో-ఆర్డినేటర్ జె.విజయ్‌గోపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఎల్ఆర్ఐటీ కళాశాలలో ఏసీఎం చాప్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

చికిత్స పొందుతూ మహిళ మృతి

దుండిగల్, సెప్టెంబర్ 14: అనారోగ్యంతో ఓ మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. సూరారం కాలనీకి చెందిన బీబీ బేగం (40) ఇటీవల సూరారంలో అనారోగ్యంతో రోడ్డు పక్కన ఉండగా.. స్థానికులు 108లో గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రెండు రోజుల కిందట మృతి చెందింది. కాగా.. మృతురాలు సూరారం ప్రాంతమని, తన భర్త పేరు హుస్సేన్ అని చెప్పిందని .. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో సెక్యూరిటీ సిబ్బంది సూరారం పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మృతురాలి సంబంధీకులు ఎవరైనా ఉంటే ఫోన్: 9908076799, 8712663299లకు సంప్రదించాలని పోలీసులు కోరారు.

ఉత్సాహంగా ఓనం సంబురాలు

కేరళ సంస్కృతి, సంప్రదాయ పండుగ ఓనం వేడుకలను శనివారం గచ్చిబౌలి కాంటినెంటల్ హాస్పటల్‌లో ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తులు ధరించిన హాస్పటల్ సిబ్బంది తమదైన శైలిలో ఎంతో ఉత్సాహంగా సంప్రదాయ నృత్యాలు చేస్తూ ఓనం సంబురాలు జరుపుకున్నారు. కాంటినెంటల్ సీఎండీ డాక్టర్ గురు ఎన్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ రఘు ఎన్ రెడ్డిలతో పాటు హాస్పటల్ వైద్యులు, నర్సులు, సిబ్బంది, ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

– శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 14

నేడు అన్నదానం

దుండిగల్, సెప్టెంబర్ 14 : సూరారం విలేజ్ లక్ష్మీనగర్‌లో మట్టి విగ్రహ ప్రతిష్ఠాపన మండపంలో ఆదివారం మధ్యాహ్నం మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు లింగం శనివారం తెలిపారు. అన్నదానం అనంతరం వినాయకుడి నిమజ్జన వేడుకలు జరుగుతాయన్నారు.

పాఠశాల దశలోనే... క్రీడా నైపుణ్యాలను పెంచుకోవాలి

ఎంఈవో హరిచందర్

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 14 : పాఠశాల దశలోనే విద్యార్థులు ఆసక్తి కలిగిన క్రీడల్లో నైపుణ్యాలను పెంచుకోవాలని, క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని కూకట్‌పల్లి, బాలానగర్ మండల విద్యాధికారి హరిచందర్ అన్నారు. కూకట్‌పల్లిలోని ఎన్ఎస్‌కేకే పాఠశాలలో 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కూకట్‌పల్లి జోన్ కబడ్డీ పోటీలను మండల విద్యాధికారి హరిచందర్, ఎంజీఎఫ్ కూకట్‌పల్లి జోన్ సెక్రటరీ యాదయ్య, పాఠశాల చైర్మన్ ఉన్నీయన్, ప్రిన్సిపాల్ సుజాతలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాఠశాల దశలోనే విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను గుర్తించాలని... ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చిన్నారుల క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. జోన్‌స్థాయి కబడ్డీ పోటీల్లో అండర్ -17 (బాలురు)విభాగంలో ప్రథ మ స్థానంలో మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాల, ద్వితీయ స్థానంలో సూర్య మెడల్ స్కూల్ నిలువగా...బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో ఆదర్శ పాఠశాల, ద్వితీయ స్థానంలో కూకట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జట్టు నిలిచింది. అలాగే అండర్ 14(బాలురు)విభాగంలో ప్రథమ స్థానంలో గ్లోబల్ మెడల్ స్కూల్, ద్వితీయ స్థానంలో ఆర్‌పీ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల... బాలికల విభాగంలో గ్లోబల్ మెడల్ స్కూల్, రెయిన్‌బో స్కూల్ నిలువగా, విజేతలుగా నిలిచిన పాఠశాల జట్లకు బహుమతులను అందజేశారు. జోన్‌లో సత్తాచాటిన జట్లు జిల్లా స్థాయి పో టీల్లో పాల్గొంటాయన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల వ్యా యామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల ప్రారంభోత్సవంలో మండల విద్యాధికారి హరిచందర్, యాదయ్య, క్రీడాకారులు

అయ్యప్పకాలనీలో మహిళ..

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్14 : ఈ నెల 10న దూలపల్లి అయ్యప్పకాలనీలో ఓ ఇంట్లో వంట వండుతున్న సమయంలో ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ లీకేజీగా మారి మంటలు వ్యాపించడంతో వంట చేస్తున్న హిందూ(39)కి తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యులు స్వల్పంగా గాయపడ్డారు. వెంటనే వారిని గాంధీ ఆసుపత్రికి తరలించగా..చికిత్స పొందుతూ హిందూ మృతి చెందింది.